## అనుమతి లేకుండా నడుపుతున్న స్నూకర్ కేంద్రాలపై చర్యలు : ఏసిపి

**వార్త ప్రభావం**

హుస్నాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త

శనివారం రోజున ప్రభాతవార్తలో 'ఠాణా' కూతవేటు దూరంలో పేకాట జోరు అనే శీర్షికతో వార్త ప్రచూరం కాగా ఈ విషయంపై హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ స్పందించారు. ఈ సందర్బంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ హుస్నాబాద్ డివిజన్ పరిధిలో అనుమతి లేకుండా స్నూకర్ కేంద్రాలను ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసి అందులో బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పేకాట స్థావరాలు ఎక్కడా ఉన్న వాటిపై ఉక్కు పాదం మోపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డివిజన్ పరిధిలో ఎలాంటి చట్టవ్యతిరేఖ చర్యలకు ఎవరు పాల్పడినా సంబందింత పోలీస్ స్టేషన్‌లలో లేదా ఏసిపి కార్యాలయంలో నేరుగా సమాచారం అందించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**కంది, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని బ్యాతోల్ గ్రామాన్ని సందర్శించేందుకు వెళుతున్న భారతీయ జనతా పార్టీ నాయకులను శనివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా ఠాణా ఆవరణలో బిజెపి మండల నాయకులు పోచారం రాములు మాట్లాడుతూ దసరా పర్వదినం రోజున బ్యాతోల్ గ్రామంలో శతాబ్ద కాలంగా వస్తున్న ఆనవాయితీ ప్రకారంగా కాకతీయుల కాలంలో నిర్మించిన స్థలంలో కాషాయ జండాను ఆవిష్కరించడం జరిగిందని, అయితే జండాను అక్కడి నుంచి తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. బ్యాతోల్ గ్రామంలో ముస్లిం ప్రజలే లేరని, అక్కడ వక్ఫ్‌బోర్డు భూములు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు తొత్తులుగా పనిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లుగా రానున్న ఎన్నికల్లో గడిదారి పట్టే టిఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పడం తథ్యమన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అరవింద్, నాయికోటి రాములు, బర్ర ప్రవీణ్, మహేందర్, మల్లికార్జున్, మధు, ఆదిత్య, మణికంఠ, సాయితేజలు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

## కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు

### సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం తిరుగుబాటు తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవనంలో ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు అది రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి కార్మికసంఘం ఏఐటీయూసి అని..సా వ్వతంత్ర్యానికి ముందు..తర్వాత కార్మికుల హక్కుల కోసం పోరాడిన ఏకైక సంఘం ఏఐటీయూసి అన్నారు. ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి అనేక కార్మిక చట్టాలను సాధించిన ఘనత ఏఐటీయూసిదేనని తెలిపారు. నేడు కార్మిక వర్గం అనేక అటుపోట్లు ఎదుర్కొంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను పూర్తిగా అణిచివేయడానికి కుట్రలు చేస్తుందాన్నరు. మేడే స్ఫూర్తితో సాధించిన 8 గంటల పని విధానాన్ని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని విధానం ప్రవేశపెట్టిందన్నారు. ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ కార్మికులకు జరుగుతున్న అన్యాయలపై నవంబరు 6,7,8వ తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర 3వ మహాసభలలో నిర్ణయాలు తీసుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. నవంబరు 6న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుంచి కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసి, భవన నిర్మాణ సంఘం నాయకులు పిట్ల మల్లేశం, అందె అశోక్, కర్ణాల చంద్రం, తౌసూపల్లి బిక్షపతి, ఐలయ్య, గంగి రాజు, బంక రాజయ్య, నర్సింలు, బెక్కంటి సంపత్, బాలయ్య, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ పేదలకు అండ

### -ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



బీమా చెక్కు అందజేస్తున్న యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** టిఆర్ఎస్ పార్టీ పేదలకు అండగా ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని నాచారం గ్రామానికి చెందిన సంగెం నర్సింలు(46) ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మరణించాడు. కాగా నర్సింలుకు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ నుండి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును శనివారం గజ్వేల్‌లో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండి కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ పటిష్టతకు కృషి చేసిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వర్గల్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోషవెంకటేష్, మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్, యూత్ అధ్యక్షుడు లింగ నాగరాజు, నాచారం ఆలయ డైరెక్టర్ పడిగె రాజు,సీనియర్ నాయకులు పూదరి యాదగిరిగౌడ్, కటికె జాని, ఆంజనేయులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కులు అందజేత



బీమాచెక్కు అందజేస్తున్న దృశ్యం

**మర్కుక్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పోతరాజు నర్సింగరావు, గణేష్‌పల్లి గ్రామానికి చెందిన మాదాను ప్రవీణ్‌లు గతకొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించారు. వీరికి టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున శనివారం గజ్వేల్‌లోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో మృతుల కుటుంబాలకు ప్రమాదబీమా రూ.2లక్షల చెక్కులను ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కష్టపడే కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, నాచారం ఆలయ చైర్మన్ హరిపంతులు, ఎంపిటిసి నరేందర్, నాయకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

### 144 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

**జహీరాబాద్ (కోహీర్), అక్టోబరు 8, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను సివిల్ సప్లై అధికారులో కలిసి కోహీర్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. కోహీర్ ఎస్ఐ సురేష్ కథనం ప్రకారం... నమ్మదగిన సమాచారం మేరకు శనివారం కోహీర్ రైల్వే గేటు వద్ద వాహనాలను తనికీ చేస్తున్న క్రమంలో డిసిఎం వాహనం (టిఎస్ 12యుడి 6358)లో 360 వివిధ రకాల ప్లాస్టిక్ సంచుల్లో 144క్వింటాళ్ల బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు. అదుపులోకి తీసుకుని రేషన్ బియ్యం సంచులను దిగ్వాల్‌లోని ఎంఎంసి గోదాంలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. వాహన డ్రైవర్, యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శ్వేత, హాజరైన అధికారులు

# నేరస్తులకు శిక్ష పడితే నేరాలు తగ్గుముఖం

## సీపీ ఎన్.శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** లాంగ్ పెండింగ్ ట్రాయల్ కేసులు ఎంత త్వరగా పరిష్కరిస్తే ప్రజలకు అంత త్వరగా న్యాయం జరుగుతుందని సీపీ ఎన్. శ్వేత అన్నారు. సీపీ కార్యాలయంలో శనివారం పోలీసు అధికారులు, సర్కిల్ కోర్టు డ్యూటీ అధికారులతో అమె సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. లాంగ్ పెండింగ్ ట్రాయల్ కేసులలో త్వరగా ట్రాయల్ పూర్తయ్యే విధంగా అధికారులు, సిబ్బంది దృష్టిసారించాలన్నారు. లాంగ్ పెండింగ్ ట్రాయల్ కేసుల్లో శిక్షల శాతం మరింత పెంచాలన్నారు. కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా కోర్టు కానిస్టేబుళ్లు ముఖ్య పాత్ర వహించాలన్నారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, ఫోక్సో కేసులలో శిక్షల శాతం పెంచాలన్నారు. అధికారులు, సిబ్బంది ఛాలెంజిగా తీసుకొని కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను డిస్పోజల్ చేయాలన్నారు. ప్రతి ఒక్క కోర్టు కానిస్టేబుల్ కోర్టు క్యాలెండర్ ప్రతి నెల అప్డేట్ చేసుకోవాలన్నారు. నేరస్తులకు కేసులలో శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులకు, సిబ్బందికి ప్రతి నెల రివార్డులు, అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. అంతకు ముందు సర్కిల్, డివిజన్ వారీగా జిల్లాలో వివిధ కోర్టులలో లాంగ్ పెండింగ్ ట్రాయల్ కేసులు, సర్కిల్ కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఏసీపీలు చల్లా దేవరెడ్డి, రమేష్, సతీష్, పోలీసు అధికారులు రవీందర్‌రాజు, రఘుపతిరెడ్డి, సైదా నాయక్, దుర్గ, స్వామిదాస్, రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణ వన్‌టౌన్ పోలీసు స్టేషన్ అవరణలో మహిళా సపోర్టు సెంటర్‌ను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

### పని భారం రీత్యా 30 శాతం అలెవెన్సు ఇవ్వాలి

**బెజ్జంకి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో 30 సంవత్సరాల కిందట నిర్మించిన పోలీసు స్టేషన్ భవనాన్ని అధునికరిస్తూ ప్రజల సౌకర్యార్థం నూతన భవనాన్ని పోలీసు సిబ్బందికి నూతన క్వార్టర్స్‌ను నిర్మించేలా ప్రభుత్వానికి విన్నవించాలని సిద్దిపేట పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా శనివారం సీపీ ఎన్.శ్వేతను కలిసి వినతి పత్రం అందించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పోలీసు స్టేషన్‌కు పలు కేసుల నిమిత్తం వచ్చే ప్రజలకు కూర్చోవడానికి స్థలంతో పాటు సౌకర్యాలు లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 30 యేండ్ల కింద నిర్మించి పోలీసు స్టేషన్ భవనంలో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉమ్మడి ఎపిలో సిఎం స్వంత జిల్లాలో పని చేసే పోలీసు సిబ్బందికి పని భారం రీత్యా 30 శాతం అలెవెన్సు ఇచ్చేవారని తెలిపారు. ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో సీఎం బందోబస్తు పర్యటన సమయంలో పనిగంటలతో సంబంధంలేకుండా గస్తీ కాస్తూ, విధులు నిర్వహిస్తూ రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చినట్లుగానే సిఎం స్వంత జిల్లా సిద్దిపేటలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి 30 శాతం అలెవెన్సు ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సీపీని కోరినట్లు వారు తెలిపారు.



సీపీ శ్వేతకు వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# నాణ్యమైన, స్వచ్ఛమైన కూరగాయలు, పండ్లు విక్రయించాలి

## విక్రయదారులందరికీ నాణ్యత గుర్తింపు సర్టిఫికెట్లు అందిస్తాం : డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ విజయ్‌కుమార్

**గజ్వేల్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త) :** నాణ్యమైన, స్వచ్ఛమైన కూరగాయలు, పండ్లు విక్రయించాలని డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌తో పాటు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలుదారులకు నాణ్యమైన కూరగాయలు, పండ్లు విక్రయించే విక్రయదారులకు నాణ్యత గుర్తింపు సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందన్నారు. గజ్వేల్ మార్కెట్‌లోని విక్రయదారులందరూ సరైన స్వచ్ఛత ప్రమాణాలు పాటించి క్రయవిక్రయాలు జరపాలన్నారు. త్వరలోనే అందరికి ఎఫ్ఎస్ఎస్ఎఐ గుర్తింపు సర్టిఫికెట్లు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. మార్కెట్‌లో స్వచ్ఛత బాగుందని, విక్రయదారులు అందరి భాగస్వామ్యంలో త్వరలోనే ఎఫ్ఎస్ఎస్ఎఐ గుర్తింపు తీసుకువచ్చి తెలుగు రాష్ట్రాల్లోని మార్కెట్‌లలో గుర్తింపు పొందిన మార్కెట్‌గా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎం.ఎ.ఖలీల్, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేంద్ర, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి, ఏఎంసి కార్యదర్శి జాన్‌వెస్లీ, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ విజయ్‌కుమార్

# సాంప్రదాయాన్ని తెలిపేదే అలయ్-బలయ్

## ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**వట్‌పల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో అలయ్-బలయ్ గొప్ప అద్భుతమైన సంస్కృతి, సాంప్రదాయమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. శనివారం నాడు మండల కేంద్రమైన వట్‌పల్లిలో ఎమ్మెల్యే అధ్యక్షతన ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డ్‌లో ఆలయ్-బలయ్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జనపద గాయకుడు, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, సింగర్ మధుప్రియ, రచ్చరవి లు ఆటపాటలతో జోరుగా సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలనుండి విజయవంతంగా జరుపుకుంటున్న ఈ ఆలయ్-బలయ్ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటినుండి సీఎం కేసీఆర్ తెలంగాణ సంస్కృతిని తెలిపేవిధంగా "బతుకమ్మ, "బోనాలు", " దసరా" వేడుకలను ఎంతో ఘనంగా అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. వట్‌పల్లి మండల ప్రజలకు త్రాగునీటికోసం సంగమేశ్వర్, బసవేశ్వర్ ఎత్తిపోతపథకాలను అంధించిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అయన ఈ సందర్భంగ గుర్తుచేశారు. అనంతరం ఎమ్మెల్యే కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులకు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఆలయ్-బలయ్ చేసుకున్నారు. ప్రముఖులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వట్‌పల్లి జెడ్పీటీసీ ఆపర్ణ, వరం చైర్మన్ వీరారెడ్డి, ఎంపీపీ కృష్ణవేణి, మార్కెట్ చైర్మన్ రజినీకాంత్, వట్‌పల్లి గ్రామ సర్పంచ్ సురేఖ తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అలయ్-బలయ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



శమీ చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

# బ్యాతోల్‌లో ఇసుక ఫిల్టర్లు, పైప్‌లైన్లు, గుడిసెలు ధ్వంసం

### వార్త కథనానికి స్పందన



అధికారులు ధ్వంసంచేసి తగులబెడుతున్న గుడిసెలు

**సంగారెడ్డి బ్యూరో 8 అక్టోబరు,ప్రభాతవార్త:** వార్త దిన పత్రికలో శనివారం వచ్చిన ఆగని ఇసుక అక్రమ రవాణ కథనానికి రెవెన్యూ, పోలీసు అధికారులు స్పందించారు. కంది మండలం బ్యాతోల్ గ్రామంలో అక్రమ ఇసుక తయారు చేస్తున్న ఫిల్టర్లను, పైప్‌లను శనివారం ద్వంసం చేసినట్లు కంది తహసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ఇసుక తయారు చేయడానికి పనిచేసే కూలీల కోరకు ఏర్పాటు చేసిన తాత్కలిక గుడిసెలను తగులపెట్టినట్లు తహసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ నిభంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలో అక్రమ ఇసుక రవాణ చేపట్టినట్లు తెలిస్తే, తమ దృష్టికి తీసుకురవాలని, తగిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సూచించారు.

## ప్రతిపక్షాలు అర్థరహిత ఆరోపణలు మానుకోవాలి

### టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నవాజ్‌మీరా

**గజ్వేల్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** ప్రతిపక్ష పార్టీల నాయకులకు సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావులను విమర్శించే స్థాయి లేదని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నవాజ్‌మీరా అన్నారు. శనివారం గజ్వేల్‌లోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీశ్‌రావులను విమర్శించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదన్నారు. గత ప్రభుత్వాల హయాంలో గజ్వేల్ అభివృద్ధి శూన్యమని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి ఎక్కడ జరిగిందని విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అన్ని హంగులతో ప్రజలకు అన్ని రకాల మేలు చేసిన వ్యక్తి సిఎం కెసిఆర్ అన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాలు, మంత్రి హరీశ్‌రావు ఆచరణతోనే గజ్వేల్ అభివృద్ధి జరిగిందన్నారు. బిజెపి నాయకులు తమకు ఇష్టంవచ్చినట్లు మాట్లాడడం సరైందికాదని, గజ్వేల్‌లో సైతం గతంలో నూతన బస్టాండ్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, కోర్టు కేసుల వల్ల నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయన్నారు. మంత్రి హరీశ్‌రావు చొరవతోనే కోర్టు కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. ఇందిరాపార్కు చౌరస్తా నుండి కోటమైసమ్మ రోడ్డు వెడల్పులో భాగంగా ఇళ్ళు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం కింద డబుల్ బెడ్‌రూం ఇళ్ళు మంజూరు చేశామని, అందులో కొందరు కోర్టుకు వెళ్ళడంతో పనులు నిలిచిపోయాయన్నారు. రెండు నెలల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తవుతాయని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ పరిస్థితి 2014కు ముందు ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో ప్రతిపక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేష్, వార్డు అధ్యక్షుడు మహంకాళి నరేష్, సబ్బని నరేష్, సయ్యద్ అఖిల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ హన్మంతరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూరాకుల సాయి, జిలానీ, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గడపగడపకు కెసిఆర్ సంక్షేమ పథకాలు

### ములుగు పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్

**ములుగు, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబంలో లబ్ది పొందుతున్నారని, పేద బడుగు బలహీన వర్గాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తుందని ములుగు పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారం గ్రామానికి చెందిన నీల బాబు, సంగుపల్లి మల్లేష్‌లు ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా వైద్యానికి అయిన ఖర్చులను సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి సిఎం సహాయనిధి నుండి నీల బాబుకు రూ.లక్ష, సంగుపల్లి మల్లేష్‌కు రూ.48వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులను శనివారం తునికిబొల్లారం గ్రామంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డిలు లబ్దిదారులకు అందజేశారు. జె.నర్సింహ్మారెడ్డి, అశోక్‌ముదిరాజ్, జమీల్, గీతారెడ్డి, ముకుంద్‌లు పాల్గొన్నారు.



తునికిబొల్లారంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## అప్పుల బాధతో గిరిజన రైతు ఆత్మహత్య

**కౌడిపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త:** కుటుంబ పోషన నిమిత్తం అప్పులుచేసి ఫౌల్ట్రీ షెడ్ నిర్మాణం చేసుకొని జీవిస్తున్న తీసుకున్న అప్పులు తీర్చాలంటూ పెరగడంతో మనోవేదనకు గురై తన కోళ్ల ఫారం షెడ్‌లోని చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కోటాల గ్రామపంచాయతీలోని లింగంపల్లి తండాలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై శివప్రసాద్‌రెడ్డి కథనం ప్రకారం లింగంపల్లి తండాకు చెందిన కేతవ్‌ఫీర్యా (45) తన సోంత వ్యవసాయ పొలంలో కోళ్ల పెంపకం కోసం బంధువుల వద్ద, మరో ముగ్గురు పెద్దమనుష్యుల వద్ద దాదాపు రూ.6,75 లక్షల అప్పు తెచ్చి కోళ్లఫారం షెడ్ కోసం పెట్టుబడి పెట్టి షెడ్ నిర్మాం చాడు. చేసిన అప్పులు ఎట్లా తీర్చాలనే మనోవేదనకు గురై శనివారం తెల్ల వారు జామున కోళ్లఫారంకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి ఎంతకు రాకపోయేసరికి అనుమానంతో భార్యవెళ్లి చూడగా షెడ్‌లో చున్నీతో ఉరే సుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య తెలిపింది. సమాచారం తెలిసిన వెంటను ఘటనా స్థలానికి చేరుకుని సమగ్రంగా పరిశీలించి శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మృతుడి భార్య కేతవాత్ బాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సీపీఐ మహాసభలను విజయవంతం చేద్దాం



పోస్టర్ అవిష్కరిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** ఈనెల 14 నుంచి 18 వరకు ఎపిలోని విజయవాడ నగరంలో సీపీఐ అధ్వర్యంలో నిర్వహించే 24వ జాతీయ మహాసభల గోడ పత్రికను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ నాయకులు మహాసభల గోడ ప్రతులను అవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ మహాసభలకు జాతీయ నాయకులతో పాటు మంత్రులు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని సీపీఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, సీపీఐ, ఏఐవైఎఫ్ నాయకులు మహేందర్, బోనగిరి రూపేష్, నిమ్మ ధర్మారెడ్డి, దొంతరవేణి మహేష్, కొమురయ్య, రాములు, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసిఆర్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యం

**ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్**

**రాయపోల్,అక్టోబర్ 8 ప్రభాతవార్త :**

దేశ అభివృద్దే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి కేసిఆర్ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ప్రకటన చేశారని ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్ అన్నారు. శనివారం ఆమే మాట్లాడుతూ..సిఎం కేసిఆర్‌తోనే దేశం అభివృద్ది చెందుతుందని అన్నారు.తెలంగాణలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయనిపేర్కొన్నారు.తెలంగాణలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించారని ఈ పథకం అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు.తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అందాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసిఆర్ జాతీయ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీతో గెలిచి సిఎం కేసిఆర్ ప్రదానమంత్రి కావడం ఖాయమన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**వర్గల్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** ప్రమాదవశాత్తు నీటిలో పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన వర్గల్ మండలం అనంతగిరిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన ఎల్లంకుల స్వామి(29) ఈనెల 6వ తేదీన నాచారం లక్ష్మీనృసింహ్మాస్వామి ఆలయానికి వెళ్ళివస్తానని చెప్పి పల్సర్ బైక్‌పై వెళ్ళి తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో హల్దీవాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు తన బైక్‌తో సహా నీటిలో పడిపోయాడు. అప్పటి నుండి గజ ఈతగాళ్ళ సహాయంతో వెతకగా శనివారం ఉదయం 6.30 గంటల సమయంలో హల్దీవాగులో స్వామి మృతదేహం లభ్యమైంది. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 76వ రోజుకు చేరిన వీఆర్‌ఏల నిరవధిక సమ్మె



రాస్తారోకో చేస్తున్న విఆర్‌ఏలు, జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు

**కొండాపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొండాపూర్‌లో కొనసాగుతున్న వీఆర్ఏల జేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం రాస్తరోకొ కార్యక్రమం నిర్వహించారు. నేటికి 76వ రోజులు గడుస్తున్న వీఆర్ఏల సమ్మె అందులో భాగంగా 2017 మహాశివరాత్రి రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర నాయకులను పిలిచి వీఆర్వో వ్యవస్థను రద్దు చేసుకుంటూ మీకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని, మీకు పేస్కేల్ ఇస్తానని, 50 సంవత్సరాలు కలిగిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, హర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇస్తానని వాగ్దానం చేసిండు. అదేవిధంగా రెండు సార్లు 2020-2022 న జరిగిన అసెంబ్లీ సభలో పైన తెలిపిన వగ్దానాలు చేసిండు. సెప్టెంబర్ 13న 6 వేల మందితో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెలో పాల్గొన్న వీఆర్ఏలు మండల అధ్యక్షులు టి కుమార్, ప్రధాన కార్యదర్శి మన్నే శ్రీశైలం, ఉపాధ్యక్షులు లింగమయ్య, కార్యదర్శి బాలరాజ్, గోపాల్, సుభాష్, నాయకులు కిష్టయ్య, మైబెల్లి లక్ష్మయ్య, అనంతయ్య, రాములు లు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేటలో ఘనంగా బతుకమ్మ పండుగ

**మునిపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** మునిపల్లి మండలంలోని మల్లారెడ్డిపేటలో శనివారం నాడు బతుకమ్మ పండుగను గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు, చిన్నారులతో కలిసి బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో సాధారణంగా బతుకమ్మ పండుగ దసరాకు రెండు రోజుల ముందు నిర్వహించడం అనవాయితీగా వస్తుంది, కానీ మల్లారెడ్డిపేటలో మాత్రం తరతరాలుగా దసరా తరువాత రెండు రోజులకు నిర్వహించడం జరుగుతుంది. ఈ వేడుకలకు ఆడపడుచులందరూ వచ్చి బతుకమ్మలను రంగురంగుల తీరొక్క పూలతో పేర్చి, గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు, చిన్నారులందరు బతుకమ్మలను ఒకచోట ఉంచి ఆటాపాటలతో వేడుకలను జరుకున్నారు. అనంతరం దగ్గరలోని నీటి కొలనులో బతుకమ్మలను వదిలారు.



బతుకమ్మలను గంగమ్మ ఒడిలోకి తీసుకెళ్తున్న మహిళలు



బిఆర్ఎస్ శ్రేణులు వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం

## మునుగోడు తరలివెళ్లిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

**చేర్యాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** నల్గొండ జిల్లా మునిగోడు ఉప ఎన్నిక ప్రచారానికి చేర్యాల మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు శనివారం పెద్దయెత్తున్న తరలివెళ్లారు. మునుగోడు ఎన్నికల ప్రచారానికి తరలిళ్తున్న పార్టీ శ్రేణులను జనగామ నియోజకవర్గ కో-అర్డినేటర్ గుజ్జ సంపత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ప్రచారానికి తరలివెళ్లిన వారిలో చేర్యాల జడ్పీటిసి శెట్టి మల్లేశం, మండల పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, చేర్యాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బండోజు భాస్కరాచారి, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల పార్టీ కన్వీనర్ తాటికొండ సదానందం తదితరులు ఉన్నారు.

## అన్‌లైన్ అప్పు ఎప్పుడైనా ముప్పే : ఎస్ఐ



కనువిప్పు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి

**తొగుట, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** అన్‌లైన్ అప్పు ఎప్పుడైనా ముప్పేనని తొగుట ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బంజేరుపల్లిలో పోలీసు కళాబృందం సభ్యులు నిర్వహించిన కనువిప్పు కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతో మంది తమ విలువైన డబ్బులను పోగొట్టుకుంటున్నారని తెలిపారు. లోన్ తీసుకున్న తర్వాత లోను కట్టేటప్పుడు సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు బాలనర్సు, రాజు, రవీందర్, తిరుమల్‌రెడ్డిలు కనువిప్పు కార్యక్రమం ద్వారా ప్రజలకు అటపాటలతో అవగాహన కల్పించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** సిఎంఆర్‌ఎఫ్ రిలిఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని సర్పంచ్ రంగనమైన రాములు అన్నారు. మండల కేంద్రానికి చెందిన కానుగంటి రాజయ్యకు సీఎం రిలిఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.20 వేల చెక్కును శనివారం మాజీ ఎంపిటిసి గొట్టం బైరయ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలు మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోవడానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బోయిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్, బిఆర్ఎస్‌తో జాతీయ పార్టీగా ఏర్పాటు పట్ల హర్షం

**సిద్దిపేట ప్రజలకు దక్కిన గౌరవం : కొండం సంపత్‌రెడ్డి**



మంత్రి క్యాంపు కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సంపత్‌రెడ్డికి బిఆర్ఎస్ పార్టీకి విరాళం అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారని అ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం, ప్రైవేటు ఎలక్ట్రిషన్ అసోసియేషన్ రూ.10 వేలు, హౌసింగ్ బోర్డు చైతన్యపూరి కాలనీ వడ్డెర సంఘం రూ. 10 వేలు శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి విరాళంగా అ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కొండం సంపత్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్, బిఆర్ఎస్‌తో జాతీయ పార్టీగా ఏర్పాటు కావడం సిద్దిపేట ప్రజలకు దక్కిన గౌరవమన్నారు. స్వరాష్ట్రం సాధించిన పార్టీ నేడు జాతీయ పార్టీగా అవతరించడం గొప్ప సందర్భమన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు మద్దతుగా విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరం అండగా ఉందమన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ అసోసియేషన్ అధ్యక్షులు అకుల ప్రశాంత్, కార్యదర్శి రవికిరణ్, సంయుక్త కార్యదర్శి బాబు, కోశాధికారి లక్ష్మనమూర్తి, వడ్డెర సంఘం అధ్యక్షులు బొదాసు మల్లేశం, శివరాత్రి బాలయ్య, బొదాసు రాజు, మల్లేశం, నర్సింహులు, రాంచంద్రం, దేశెట్టి యాదగిరి తదితరులు ఉన్నారు. అలాగే జిల్లా ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం ప్రతినిధుల అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రూ. 15 వేల విరాళం అందించారు. భారత్ రాష్ట్ర సమితతి పార్టీకి తమ వంతుగా విరాళం అందించినట్లు ఫోటో గ్రాఫర్స్ ప్రతినిధి ప్రభుదాస్, బాబుపరిదొద్దిన్, వెంకన్న, యాదగిరి, అగము, ఉషశ్రీ, రవిలు తెలిపారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేందుకు కమిషన్ వేయడం హర్షణీయం : సికిందర్

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేందుకు అధ్యానికి సుప్రీమ్ కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాలకృష్ణన్ సారథ్యంలో కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించడం హర్షణీయని బిఆర్ఎస్ నాయకులు, జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు నెలమల్లి సికిందర్ అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ గతంలో మతము మారిన దళితులకు 1956 నుంచి సిక్కు మతంలో, 1990 నుంచి భౌద్ద మతంలో మారిన దళితులను దళితులుగానే ఎస్సీ హోదా ఇచ్చారని తెలిపారు. మతం మారిన దళితులకు క్రైస్తవ, ముస్లింలకు హోదా కల్పించనందున చాలా వెనకబడి ఉన్నారని తెలిపారు. గతంలో నియమించిన జస్టిస్ రంగనాథ్ మిశ్రీ కమిషన్, జస్టిస్ రాజేందర్ సచ్చర్ కమిషన్‌లు తమ నివేదికలో స్పష్టంగా వెల్లడించాయన్నారు. ఇప్పటికైనా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జస్టిస్ బాలకృష్ణన్ సారథ్యంలో ఉన్న కమిషన్ తమ కాలపరిమితిలో నివేదిక సమర్పించాలన్నారు. సమావేశంలో జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు జాషువా, శ్రీసాగర్, రాజారత్నం, శ్రీపాల్, సీమోను, జోషి, రంగనాయకులు, కరుణాకర్‌లు ఉన్నారు.

## బిఆర్ఎస్ దేశంలోనే బలమైన శక్తిగా మారుతుంది

**ఎంపిపి పాండుగౌడ్**

**మర్కుక్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** భారతదేశ రైతు వ్యవస్థను మార్చేందుకే దేశ రాజకీయాల్లో నూతన విధానాలను అమలు పర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని భారతీయ రాష్ట్ర సమితిగా మార్చారని ఎంపిపి పాండుగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు విజయవంతం కాగా దేశంలో కూడా తెలంగాణ మాదిరిగా అభివృద్ధి చేసేందుకే బిఆర్ఎస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుబంధు, రైతుబీమా లాంటి రైతు పథకాలు ఎంతగానో ఇతర రాష్ట్రాలకు ప్రభావితం అయ్యాయని అన్నారు. భవిష్యత్తులో బిఆర్ఎస్‌కు మంచిరోజులు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి



కార్యక్రమంలో మాట్లాడుతున్న చత్రునాయక్

**గజ్వేల్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** యంగ్ ఇండియాకి బోల్ సీజన్-2 కార్యక్రమంలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ఆధ్వర్యంలో డిబెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియాకి బోల్ సీజన్-2 రాష్ట్ర అధ్యక్షుడు చత్రునాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి యూత్ కాంగ్రెస్ నాయకులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విదివిధానాలపై యూత్ కాంగ్రెస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు, మహిళలపై అత్యాచారాలపై అవగాహన గురించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న పాలన గురించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నీళ్ళు, నియామకాలు, నిధులు అని మేనిఫెస్టోలో పొందుపరిచి 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలను ఆకాశానికి పెంచి మధ్యతరగతి, సామాన్య ప్రజలపై పెనుభారం మోపిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు నాయిని యాదగిరి, న్యాయవాది యాదగిరి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నేత నాగరాజు, యూత్ కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి జకీర్, కరుణాకర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన సంగపురం పెద్దఎల్లయ్య(60) మరణించడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకునేలా చూస్తామని పేర్కొన్నారు. వారివెంట స్థానిక కౌన్సిలర్ బొగ్గుల చందు, నాయకులు సంగపురం ఎల్లయ్య, పొన్నాల కుమార్, వార్డు మహిళా అధ్యక్షురాలు సంగపురం భాగ్య, మైస ఎల్లయ్య, బయ్యన్నగారి రాములు, గడ్డమీది రాములు, పోతగల్ల యాదగిరి, వెంకటేష్, ప్రవీణ్, రాజు, రాములు తదితరులు ఉన్నారు.

### వర్గల్‌లో..

**వర్గల్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఆత్మ కమిటీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ గ్రామానికి చెందిన అయ్యగల్ల శంబయ్య అల్లుడు శంకర్ చనిపోవడంతో అతని కూతురు వీధిన పడింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పంపించగా అట్టి నగదును ఆత్మ కమిటీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డితో పాటు భరత్, దిలీప్‌గౌడ్, నవీన్‌ముదిరాజ్‌లు ఆ కుటుంబానికి అందజేశారు.

## గౌతమ బుద్ధుడి ఆలోచనలు సమాజ అభివృద్ధికి తోడ్పాటు

**గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** గౌతమ బుద్ధుడి ఆలోచనలు సమాజ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్ అన్నారు. సంగారెడ్డిలో తన స్వగృహంలో నిర్వహించిన బైద్ధ బిక్షుల వస్త్రదాన కార్యక్రమంలో ఐదు మంది బౌద్ధ బిక్షులకు వస్త్రదానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బౌద్ద బిక్షులు ప్రసంగిస్తూ గౌతమ బుద్ధుడు మార్గం ఎంతో అనుసరణీయమని అన్నారు. బుద్ధడి ఆలోచనలను ఆచరణకు పెట్టాలని, ప్రతి ఒక్కరూ పంచశీల పాటించడంతో మనుషుల్లో మంచి పరివర్తన వస్తుందని, చెడు లక్షణాలకు దూరంగా ఉంటారని అన్నారు. తద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. బుద్ధడు పంచశీల సూత్రాలు నేటికీ దైనందిత జీవితాల్లో వెలుగులు చూపుతున్నా యని డాక్టర్ వైద్యనాథ్ అన్నారు. బుద్ధుడు అలోచనలు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామని, అందుకోసం బుద్ధ విహార్ ఏర్పాటుకు పునుకుంటామని అన్నారు. అందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు బౌద్ధ బిక్షులను వైద్యనాథ్, మధులత వారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి వారికి వస్త్రదానం నిర్వహించారు. ఈ కార్యక్ర వివిధ సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ అంబేద్కరిస్టులు నాగన్న, అతిమెల మాణిక్యం, మానయ్య, రాములు, కూన వేణుగోపాల్, మాల రవికుమార్, తుకారం, మారుతి, మల్లేశం, శ్యామ్, బాలయ్య, నరసింహులు, ప్రవీణ్ సంచుల, జగన్, బస్వారాజ్, సాయిలు, దుర్గాప్రసాద్, భాను, సురేష్, జెట్టెయ్య, తదితరులు పాల్గొన్నారు.



బౌద్ధ బిక్షులకు వస్త్రదానం కార్యక్రమం నిర్వహిస్తున్న గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్ కుటుంబసభ్యులు



అంత్యక్రియల్లో పాల్గొన్న సర్పంచ్ సంతోష్‌నాయక్

## అనారోగ్యంతో కార్యదర్శి మృతి

**అంత్యక్రయలకు హాజరైన సర్పంచ్.. ఆర్థిక సహాయం అందజేత**

**అక్కన్నపేట, అక్టోబర్, 8ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలంలోని కపూర్‌నాయక్‌తండా గ్రామ కార్యదర్శి లింగంపల్లి కనుకయ్య శనివారం రోజున అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్ కనుకయ్య అంత్యక్రియలకు హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మృతికి గల కారనాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన కార్యదర్శి కుటుంబాన్ని చూసి చలించిన సర్పంచ్ సంతోష్ ఆయన అంత్యక్రియలకు రూ 20వేలు ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటుకున్నారు.అనంతరం కార్యదర్శి కనుకయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**హుస్నాబాద్,అక్టోబరు8,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టస మీపంలో చోటుచేసుకుంది.హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం మాలపల్లి గ్రామానికి చెందిన బండి వెంకటయ్య శనివారం ఉదయం 5గంటల సమయంలో మాలపల్లి నుండి హుస్నాబాద్‌కు టివిఎస్ ఎక్స్ఎల్ టిఎస్ 36బి5842 నంబర్ గల ద్విచక్రవాహణంపై వస్తుండగా మార్గం మధ్యలోనే ఎల్లమ్మ చెరువు కట్ట సమీపంలో జాన్ డియర్ ట్రాక్టర్ టిఎస్ 36డి7452 గల ట్రాక్టర్ డ్రైవర్ గెంట్యాల సాయి కిరణ్ అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహణం పై వస్తున్న వెంకటయ్య వాహనాన్ని ఢీకొట్టడంతో వెంకటయ్యతో పాటు వాహనంపై వస్తున్న మొగిలిలకు తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింగా చికిత్స పొందుతూ వెంటకయ్య చనిపోగా మొగిలి చికిత్స పొందుతున్నారని వెంకటయ్య బార్య కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ భూమయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బెల్ట్ షాపుల్లో మద్యంతో పాటు మారకద్రవ్యాలు

**-నిర్మూలించాలని తీర్మానం చేసి ఎక్సైజ్ ఎస్ఐకి సర్పంచ్ వినతి**



ఎక్సైజ్ ఎస్ఐకి గ్రామ పంచాయతీ తీర్మాణం అందిస్తున్న సర్పంచ్

**హుస్నాబాద్,అక్టోబరు8,ప్రభాతవార్త:** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం బస్వాపూర్ గ్రామ బెల్ట్‌షాపుల్లో మద్యంతో పాటు మారక ద్రవ్యాలు విక్రయిస్తున్నారని బస్వాపూర్ సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా గ్రామస్థులతో కలసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బెల్ట్ షాపుల వల్ల యువత మద్యంతో పాటు మారకద్రవ్యాలకు బానిసై అనారోగ్యాలను కొని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఎక్సైజ్ అధికారులు స్పంది ంచి బస్వాపూర్‌లోని బెల్ట్‌షాపులను నిర్మూలించాలని గ్రామసభలో తీర్మానం చేసి ఆ తీర్మానాన్ని ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్‌కు అందజేశారు.

## జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు,అన్నదానం



ఆలయంలో ప్రత్యేక పూజలందుకుంటున్న శ్రీజలాంజనేయస్వామి

**నర్సాపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుదాకర్‌చారి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈమేరకు అన్నదానం, పూజా కార్యక్రమాలు అన్నదాతలు నర్సాపూర్ పట్టణానికి చెందిన నరేశ్‌చౌదరి కుటంభ సభ్యులు, జానకంపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యుల అధ్వర్యంలో భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి అబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు నర్సాపూర్ పట్టణానికి చెందిన నరేశ్‌చౌదరి కుటంభ సభ్యుల, జానకంపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి,అన్నదాతలు నర్సాపూర్ పట్టణానికి చెందిన నరేశ్‌చౌదరి కుటంభ సభ్యుల,జానకంపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు,, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు నిర్మించి నాలుగేళ్లయినా అర్హులకు అందించరా?

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి**

**పాపన్నపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని బాచారంలో పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించిన నాలుగేళ్ల అయినా అర్హులైన పేద వారికి అందించకుండా అధికారులు చోధ్యం చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం బాచారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇండ్లను నాణ్యత లేకుండా నిర్మిం చడమే కాకుండా అర్హులైన నిరుపేదల నుంచి 20 వేల రూపాయల చొప్పున వసూలు చేసి నాలుగు సంవత్సరాలు అవతున్నా ఇంకా ఇండ్లు కేటాయిం చకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే స్పందించి నిర్మించిన ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షులు గోవింద్‌నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఎంపిటిసి సభ్యులు రమేష్‌గౌడ్, నాయకులు నిట్టలాక్షప్ప, సతీషప్ప, బాచారం గ్రామస్థులు పాల్గొన్నారు.

# లలిత కళల ద్వారా సమాజంలో మార్పునకు కృషి చేస్తున్నాము

**సంస్కార భారతి అఖిల భారత అధ్యక్షులు వాసుదేవ్ కామత్**

నార్సింగి, అక్టోబర్ 8 ప్రభాతవార్త : లలిత కళల ద్వారా సమాజంలో మార్పును తీసుకువచ్చేందుకు సంస్కార భారతి కృషి చేస్తుందని ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు వాసుదేవ్ కామత్ పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని శారదాధామంలో సంస్కార భారతి అఖిల భారతీయ సాధారణ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ్ కామత్ మాట్లాడుతూ సంస్కార భారతిని 1981లో బాబా యోగేంద్రజీ ప్రారంభించారని వివరించారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా 12.వందల శాఖలతో కొనసాగుతుందని తెలిపారు. ప్రతీ ఏడాది ఒక్కో రాష్ట్రంలో జాతీయ స్థాయి సభలు నిర్వహిస్తున్నామని, అందులో భాగం గానే ఈ సారి తెలంగాణలో ఈ సభలు జరుపుతున్నామని స్పష్టం చేశారు. ఈ సభల్లో గత ఏడాది తీసుకున్న నిర్ణయాలు ఏ మేరకు అమలు చేయబడ్డాయి? వాటి అమలులో ఏమైనా మార్పులు చేయాలా? ఫలవంతం అయ్యాయా? వంటి అంశాలపై పునశ్చరణ చేయడం జరిగిందన్నారు. అలాగే వచ్చే ఏడాది కాలం పాటు సంస్కార భారతి ఏవిధమైన పాత్రను పోషించాలి అన్న అంశాలపై జాతీయ స్థాయి నాయకత్వం అంతా కలిసి నిర్ణయాలు తీసుకుందన్నారు. భావిభారత పౌరులైన విద్యార్థులకు మన దైన సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనంను వివరించి, వారిచేత



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని శారదాధామంలో ఏర్పాటు చేసిన సంస్కార భారతి అఖిల భారతీయ సాధారణ సమావేశంలో ప్రసంగిస్తున్న జాతీయ అధ్యక్షులు వాసుదేవ్ కామత్

ఆచరింపజేసేందుకు సంస్కార భారతి విశేషంగా కృషి చేస్తుందన్నారు. అఖిల భారత సంఘటనా మంత్రి అభిజిత్ గోఖలే నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో సంస్కార భారతి ప్రతినిధులు సావంత్ రంజన్, అరుణ్ కుమార్, ప్రొఫెసర్ అనురాధ, జొన్నల గడ్డ గౌరి, శ్రీకళకృష్ణా, అశ్విని దావేలతో పాటు 300మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ ఆశీర్వచనం దుగ్గిరాల ఆత్మీయ రంగస్థల పురస్కారం : డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త : ఈరోజు రంగస్థల రంగంలో 9 దశాబ్దాల వయస్సు దాటిన అత్యంత ప్రముఖులైన 3 నాట శిఖరాలున్నాయని, ఒకరు దుగ్గిరాల సోమేశ్వరరావు, మరొకరు జి.ఎస్.ఎన్.శాస్త్రి, మూడవవారు పొన్నాల రామసుబ్బారెడ్డిలున్నారని, ఇందులో 91 ప్రాయంలో ఉన్న దుగ్గిరాల సోమేశ్వరరావు ప్రఖ్యాత రంగస్థల నటుడు, దర్శకుడు, అన్నింటికిమించి గొప్పకవి, ప్రాతఃస్మరణీయుడని, ప్రతిష్టాత్మక ఎన్.టి.ఆర్ రంగస్థల, గురజాడ సాహితీ పురస్కారాలతోపాటు మరెన్నో పురస్కారాలు అందుకున్నారని, ఆయన జన్మదిన సందర్భంగా నాటక, కళారంగాల్లో విశేష సేవలందిస్తున్న నలుగురు ప్రముఖులకు ప్రదానం చేసిన దుగ్గిరాల ఆత్మీయ రంగస్థల పురస్కారం, పురస్కారంతోపాటు అందించినది 5వేల రూపాయలే అయినా 5లక్షలకుమించిన ఆత్మగౌరవ, ఆశీర్వచన పురస్కారమని శనివారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాలయంలో డా. డి.విజయభాస్కర్ సభాధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. కె.వి.రమణాచారి అభివర్ణించారు. ఎప్పటికప్పుడు తన ఆలోచనలు, ఆశీస్సులు, ఆత్మీయతలను తనతో పంచుకుంటున్న సోమేశ్వరరావు తన పుట్టినరోజున హైదరాబాద్ నగరంలో 300కోట్ల పైచిలుకు ఆదాయమున్న 477మందికికన్నా మిన్నగా నలుగురు కళాసేవలకు రంగస్థల పురస్కారంతో సత్కరించుకొని మనఃస్ఫూర్తిగా 5వేల రూపాయల నగదు అందించడం ఆయన హృదయ వైశాల్యానికి నిదర్శనమని కొనియాడుతూ, నేడు దుగ్గిరాల ఆత్మీయ పురస్కార గ్రహీతలను అభినందించారు. డా. డి.విజయభాస్కర్ అధ్యక్షోపన్యాసంలో నాటక రంగంలో ఎన్నో అద్భుతమైన పాత్రలలో నటించి ఆయా పాత్రలకే ప్రాణంపోశారని, ఎన్నో నాటకాలను విశ్వవ్యాప్తం చేశారన్నారు. విశిష్ట అతిథి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లలితకళాపీఠాధిపతి డా. కోట్ల హనుమంతరావు దుగ్గిరాల సోమేశ్వరరావు నాటక గురువు, గొప్ప దర్శకుడు, రచయిత, ఎన్నో పరిశోధనలకు మూలపురుషుడన్నారు.



పురస్కారగ్రహీతలతో రమణాచారి, విజయభాస్కర్, హనుమంతరావు, శాస్త్రి తదితర అతిథులు

## గంగపుత్రుల సమస్యల పరిష్కారం పట్ల మంత్రి కెటిఆర్ భరోసా



మంత్రి కెటిఆర్‌ను కలిసిన గంగపుత్ర సమన్వయ కమిటీ సభ్యులు

సికింద్రాబాద్, అక్టోబర్ 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గంగపుత్ర కుటుంబాం సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, వారి సమస్యలన్నిటికి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని ఐటీ, పురపాక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. హైద్రాబాద్ ప్రగతి భవన్‌లో గంగపుత్ర సమన్వయ కమిటీ చైర్మన్ దీటీ మల్లయ్య, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది దేశబోయిన రఘుల ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ బృందం మంత్రి కేటీఆర్‌ను కలిసి పలు సమస్యలను వివరించారు. నిజామాబాద్ జిల్లాలో ఐదు ఎరాల విస్తీర్ణంలో ప్రస్తుతమున్న కూరగాయల మార్కెట్ స్థానంలో ప్రత్యేక ఫిష్ మార్కెట్ ఏర్పాటు, వరంగల్ జిల్లా గంగపుత్ర హౌజింగ్ సొసైటీలో దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న గంగపుత్ర కుటుంబాలను గుర్తించి వారికి మూడు లక్షల నిధులు సమకూర్చాలని, గంగపుత్ర మత్స్యకార సహకార సొసైటీలకు సంబందించి ఇది వరకే జారీ చేసిన సర్క్యులర్ స్థానంలో ప్రత్యేక జీఓ విడుదల చేయాలని చేసిన విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యాక్రమంలో దేశబోయిన రఘు, కైరంకొండ యాదగిరి, పాక మధుసూదన్, నామాల శంకర్, ఇటికెల సతీష్, డోలి రాజలింగం, రాజేందర్ కుమార్, రాజేష్ ఖన్నా, నారాయణలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ భార్యభర్తలకు ఒకే జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న వివేక్

సైఫాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త: ఒకే జిల్లాలో ఉపాధ్యాయ భార్యభర్తలకు ప్రభుత్వం పోస్టింగ్‌లు కల్పించాలని స్పౌస్ ఫోరమ్ విజ్ఞప్తి చేసింది. ఉపాధ్యాయుల బదిలీకి జారీ చేసిన జివొ 317 వల్ల భార్యభర్తలు వేర్వేరు జిల్లాల్లో విధులు నిర్వహిస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం కన్వీనర్ వివేక్, కో-కన్వీనర్ ఖాదర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వేర్వేరు జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వడం భార్యభర్తలు వారు పిల్లలను, తల్లిదండ్రులను చూసుకోలేక పోతున్నారని, అంతే కాకుండా 100 నుంచి 300 కిలోమీటర్ల వరకు ప్రయాణించి అలసిపోతున్నారని, అంతేకాకుండా మానసిక వత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే జిల్లాలో భార్యభర్తలకు పోస్టింగ్స్ ఇవ్వాలని సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేసినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికి 19 జిల్లాలలో బదిలీలు జరిగాయని, మిగిలిన 13 జిల్లాల్లో సిఎం ఆదేశాలను అధికారులు అమలు చేయకుండా నిర క్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. గత 9 నెలలుగా ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే అధికారులు స్పందించాలని, సిఎం కెసిఆర్ న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫోరం ప్రతినిధులు జానికిరాంరెడ్డి, ఆనందం, ప్రశాంత్, నాగరాజు, రాములు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా సాగిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త: సుబ్బు మ్యూజిక్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన 'ఈనాటి ఈబంధమేనాటిదో' పేరుతో నిర్వహించిన తెలుగు-హిందీ సినీ సంగీత విభావరి అందరిని అలరించింది. అలనాటి మేటి గాయనీ గాయకులు ఎస్‌పి.బాలు, ఘంటసాల, మహ్మద్ రఫీ, కిషోర్‌కుమార్, లతామంగేష్కర్, సుశీల, జానకీ పాడిన పాటలను శ్రీధరం రామసుబ్రహ్మణ్యంతో పాటు గాయనీ గాయకులు మురళీధర్, వి.ఎ.లక్ష్మి, ఏ.ఎం.త్యాగరాజు, సూర్య, ఎంఎస్ఎన్.రావు, శ్రీనివాస్‌రెడ్డి, కె.శ్రీనివాసరావు, రవికిషోర్, డాక్టర్ సంపత్‌కుమార్, అరుణ్‌కుమార్, ప్రవీణ్, సాయిరామ్, సత్యదీప్తి, శ్యామల, అనూష, దివ్యజ్యోతి, స్వప్న తదితరులు అద్భుతంగా గానం చేశారు.

## గొలుసు దొంగను అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు

**మూడు తులాల పుస్తెలతాడు స్వాధీనం**



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ జోన్ డిసిపి

సైబరాబాద్ ప్రతినిధి, అక్టోబరు 8 ప్రభాతవార్త : ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలోని పుస్తెల తాడును తెంచుకొని బైకుపై పారారైన యువకున్ని పది రోజుల అనంతరం మియాపూర్ పోలీసులు అరెస్టుచేసి అతను దొంగలించిన మూడు తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై శనివారం మాదాపూర్ డిసిపి శిల్పావలి విలేకరులకు వివరాలు వెల్లడించారు. కృష్ణాజిల్లా, గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన మాలిసెట్టి నరేష్(35) గత 15 సంవత్సరాలుగా నగరంలోని రాంనగర్ ప్రాంతంలో నివాసముంటున్నాడు. గతంలో క్యాబ్‌డ్రైవర్‌గా పనిచేసిన ఇతను జల్సాలకు అలవాటుపడి డబ్బులు సరిపోకపోవడంతో చిన్నచిన్న దొంగతనాలు చేస్తున్నాడు. 2011లో ఇతనిపై చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో మెబైల్‌ఫోన్ స్నాచింగ్ కేసు నమోదైంది. 2019లో ఇతనిపై గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లోనూ మరో కేసు నమోదైంది. కాగా ఇతను గతనెల 27వ తేదీన దొంగలించిన పల్సర్‌బైకుపై మియాపూర్‌కు వచ్చాడు. సదరు బైకును గుర్తించకుండా ఉండేందుకు నెంబరు మార్చి రెండు రోజులపాటు పలు కాలనీలలో తిరుగుతూ ఒంటరిగా వెళ్లే మహిళలకోసం వెతికాడు. రెండు రోజులపాటు బస్టాపుల్లోనే నిద్రిస్తూ ఇక్కడే మకాంవేసిన నరేష్ 29వ తేదీ మధ్యాహ్నం సమయంలో మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మయూరినగర్‌లో ఒక మహిళ ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్నడి గమనించి బైకుపై ఆమెను వెంబడిస్తూ ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును తెంచుకొని పరార య్యాడు. పుస్తెలతాడును తెంచే సమయంలో సదరు మహిళ దాన్ని గట్టిగా పట్టుకోవడంతో కొంతభాగం ఆమె చేతిలోనే ఉండిపోయింది. ఈవిషయమై ఆమె మియాపూర్ పోలీసులకు సమాచారమందించగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు తమకందిన విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం నిందితుడు నరేష్‌ను ఎస్ఆర్‌నగర్‌లోని సాన్వీ హాస్టల్‌లో అదుపులోకి తీసుకు న్నారు. పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించిన నిందితునివద్దనుంచి మూడు తులాల పుస్తెల తాడును స్వాధీనం చేసుకొని శనివారం రిమాండుకు తరలించారు. కాగా జనసమ్మర్దం తక్కువగావుండే ప్రాంతాల్లో ఇలాంటి చైన్‌స్నాచింగ్‌లు ఎక్కువగా జరుగుతున్నాయని, మహిళలు బంగారు ఆభరణాలతో నడుచుకుంటూ వెళ్లే సమయంలో తమ కొంగును మెడపై కప్పివుంచాలని డిసిపి తెలిపారు. ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి వీధిలో సిసికెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. నేరాలను అదుపుచేయడంలో సిసి కెమెరాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ఈకేసును చాలెంజ్‌గా తీసుకొని పదిరోజుల్లోనే నింది తున్ని అరెస్టుచేసిన మియాపూర్ పోలీసులను అభినందించి రివార్డులు అందించారు. ఈ సమావేశంలో మాదాపూర్ అడిషనల్ డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి, మియాపూర్ ఎసిపి కృష్ణప్రసాద్,ఇన్‌స్పెక్టర్ తిరుపతిరావు, డిఐ కాంతారెడ్డి,డిఎస్ఐ జగదీశ్వర్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా ఫర్నీచర్‌ను అందజేయడం అభినందనీయం : జంపనప్రతాప్



ప్రభుత్వ పాఠశాలలకు అందజేసేందుకు ఫర్నీచర్‌ను పరిశీలిస్తున్న జంపనప్రతాప్,సంస్థ చైర్మన్ మధుసూదన్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 8 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధులు అరిగె రామస్వామి, చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ అరిగె మధుసూదన్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్‌లోని 18 ప్రభుత్వ పాఠశాలలకు తయారు చేస్తున్న ఫర్నీచర్‌ను శనివారం జంపనప్రతాప్,మధుసూదన్‌లు పరిశీలించారు.

### రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

**ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర**



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

ధర్నాచౌక్, అక్టోబర్ 8, ప్రభాతవార్త: సీపీఐ 24 వ జాతీయ మహాసభల సందర్భంగా ఈనెల 11న నిరుద్యోగ భారతం-నేటి యువత కర్తవ్యం అనే అంశంపై నిర్వహించనున్న రాష్ట్ర సదస్సుకు యువత పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ధర్మేంద్ర పిలుపునిచ్చారు. శనివారం హిమాయత్‌నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సదస్సు గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించటంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. దేశంలో నిరుద్యోగసైన్యం పెరిగిపోతున్న తరుణంలో ఏఐవైఎఫ్ నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేయనుందని, దానిలో భాగంగా రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ సదస్సుకు ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ సి.కాశీం ప్రధాన వక్తగా హాజరవుతారని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్.బాలకృష్ణ, నాయకులు మహమూద్, టి.సత్యప్రసాద్, రాకేష్, ప్రదీప్ పాల్గొన్నారు.

### బాగ్‌లింగంపల్లి సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

చిక్కడపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నిర్మాణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షిరిడి సాయిబాబా ఆలయాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు నాగయ్యగౌడ్, సిరిగిరి కిరణ్, నేతా శ్రీనివాస్, మల్లేష్‌యాదవ్, నవీన్‌నాయక్, ప్రకాశ్‌రెడ్డి, సంతోష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నియామక పత్రాన్ని అందుకుంటున్న శ్రీధర్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 8, ప్రభాతవార్త : మేడ్చల్ మల్కాజగిరి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా పాపిరెడ్డి నగర్‌కు చెందిన చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి, రెడ్డి జాగృతి అధ్యక్షుడు ఎడ్ల ఉప్పల్‌రెడ్డిల చేతులమీదుగా శ్రీధర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఓసి సామాజిక వర్గంలో కూడా చాలా మంది నిరుపేదవారు ఉన్నారని వారికి పదిశాతం రిజర్వేషన్‌లో భాగంగా ఇడబ్ల్యూఎస్‌లో ఎలాంటి బేదం లేకుండా అందరికి ఒకే పెర్సెంటేజ్ వుండేలా చూడాలని కోరారు. దీనికోసం నిరంతరం తనవంతుగా అందరితో కలిసి పల్గొంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్షులు, స్థానిక నాయకులు చిట్టిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఈరెడ్డి దేవేందర్‌రెడ్డి, డాకమొల్ల రాజనర్సింహారెడ్డి, ఏనుగు సబితారెడ్డి, వరపు సుజాతరెడ్డి, విక్రమ్‌రెడ్డి, మేకల నర్సింహారెడ్డి, కంటె సాయన్న తదితరులు పాల్గొన్నారు.

### నార్సింగిలో మౌలిక వసతుల కల్పనకే తొలి ప్రాధాన్యత

నార్సింగి, అక్టోబర్ 8 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకే తొలి ప్రాధాన్యతనిస్తున్నామని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీలో కౌన్సిలర్ అరుణజ్యోతి యాదవ్‌తో కలిసి రూ.15లక్షలతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజి పనులను వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు. స్థానికులు రాజ్ కుమార్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కార్పొరేటర్



మంత్రిని ఆశీర్వదిస్తున్న పండితులు

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రులు, రావణ దహన కార్యక్రమాలు విజయవంతం అయిన సందర్భంగా రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్యాదవ్‌ను శనివారం సనత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, హనుమాన్ దేవస్థానం ఆలయ ఈవో శ్రీనివాస్‌రాజు, డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, ప్రధాన అర్చకులు పరుశురాం, రవీంద్రాచార్యులు మంత్రికి వేద మంత్రాలతో, ఆశీర్వచనాలతో పాటు ఆలయ ప్రసాదాలను అందజేశారు. కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం దసరా కార్యక్రమాలను విజయవంతం చేసిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గోకుల్ థియేటర్ ఆపోజిట్‌లైన్‌లో ఉన్న రోడ్డుకి ఈ నెల 30వ తేదీన కమాన్‌కు శంకుస్థాపన కార్యక్రమానికి రావలసిందిగా కార్పొరేటర్ మంత్రిని కోరారు. మంత్రి తప్పకుండా వస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రేపుంజయ్‌శర్మ, వెంకట్‌శర్మ, సూపర్వైజర్ శ్రీనివాస్, రాజేష్ ముదిరాజ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## రేపు జర్నలిస్టుల డిమాండ్స్ డే

**ఇండ్ల స్థలాల సమస్యల పరిష్కారానికై..**

**జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా**

సైఫాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటి ప్రకటించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వవచ్చంటూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని ఫెడరేషన్ తెలిపింది. గత 35 సంవత్సరాలుగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, ఇప్పటికైనా ఇండ్లు, ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య డిమాండ్ చేశారు. 10న ఇళ్ల స్థలాల కోసం, బస్‌పాస్‌లు, టోల్‌గేట్ సమస్య, జర్నలిస్టు బంధు, రైల్వే పాసులపై అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రాలు సమర్పించాలని వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మానసిక వికాస ప్రదాతలు పుస్తకాలు

**తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**

రవీంద్రభారతి, అక్టోబరు 8 ప్రభాతవార్త : విద్య, విజ్ఞానం, వికాసం, వినోదంతోపాటు మానసిక వికాస ప్రదాతలుగా పుస్తకాలు ఎంతగానో తోడ్పడుతాయని తెలంగాణ రాష్ట్ర బి.సి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సాంస్కృతిక, సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఉజ్వల సంయుక్త ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయుడు సత్యనారాయణ యాదవ్ (సతీష్) పర్యవేక్షణలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో బైసా దేవదాసు సభాధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. వి.కృష్ణమోహన్‌రావు విశిష్ట అతిథులు ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, డా. ఎం.కె.రాము, విశ్రాంత జడ్జి బూర్గుల మధుసూదన్, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, డా. శ్రీధర్‌రావు, టి.నరేష్, డా. కావూరి శ్రీనివాస్, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కె.రాధిక, ఎం.లక్ష్మీ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత కోట శ్రీరామమూర్తి రచించిన గీతామకరందము పుస్తకాన్ని ఆవిష్కరించగా డా. ఎం.కె.రాము విజ్ఞానదీపిక పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం వకుళాభరణం మాట్లాడుతూ శ్రీరామమూర్తి రచించిన గీతామకరందములో శ్లోకాలను అందరికీ అర్థమయ్యేరీతిలో సరళమైన భాషలో అద్భుతంగా వివరించారని కొనియాడారు. మామిడి హరికృష్ణ ప్రారంభోపన్యాసం కావించగా సభకుముందు చిన్నారుల నృత్యప్రదర్శనలు విచ్చేసిన అశేష ప్రేక్షకులను ఆకట్టుకొని ఎంతగానో అలరించాయి.

## రహదారిపై గుర్తు తెలియని మృతదేహం

అఫ్జల్‌గంజ్,అక్టోబర్ 8ప్రభాతవార్త: రహదారిపై పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి(40) మృతదేహాన్ని సుల్తాన్‌బజార్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎస్.ఐ మధుసూధన్ కథనం ప్రకారం.. ఈనెల 6వ తేదిన చాదర్‌ఘాట్‌లోని విక్టరీప్లేగ్రౌండ్ వద్ద సుమారు 40 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతిచెంది పడి ఉన్నాడు. విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహానికి శవపంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి అనారోగ్యంతో బాధపడుతూ మరణించి ఉంటాడని పోలీసులు తెలిపారు. ఈకేసును సుల్తాన్‌బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బెంగాలీల సమస్యల పరిష్కారం కోసం కృషి : హోంశాఖ మంత్రి మహమూద్ అలీ



హోంశాఖ మంత్రి మహమూద్ అలీని కలిసిన టిఆర్ఎస్ నాయకులు

చార్మినార్,అక్టోబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీని శనివారం తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు దీపాంకర్ పాల్ఆధ్వర్యంలో పలువురు నాయకులు,సమితి ప్రతినిధులు కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ బెంగాలీల సమస్యలను పరిష్కరించటానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు,సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కారు నడిపి డివైడర్‌ను ఢీకొట్టారు

సైబరాబాద్ ప్రతినిధి, అక్టోబరు 8 ప్రభాతవార్త : పీకలదాకా మద్యం సేవించిన నలుగురు యువకులు కారులో వెళ్తూ రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి గాయాలపాలైన సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ రవీంద్రప్రసాద్ తెలిపిన ప్రకారం ఈఘటన వివరాలు ఇలావున్నాయి. శ్రీనగర్‌కాలనీకి చెందిన టి.కార్తీక్ (29) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను తన కారు(టిఎస్11ఇఎమ్5858)లో ముగ్గురు స్నేహితులు మహేష్(23),సాగర్‌రెడ్డి(23),వినయ్‌కుమార్(23)తో కలిసి మాదాపూర్ ప్రాంతంలో పీకలదాకా మద్యం సేవించారు. అనంతరం ఉదయం 5:20 నిమిషాల ప్రాంతంలో సైబర్‌టవర్స్ జక్షన్ నుంచి జూబ్లీహిల్ వైపు వైపు వెళ్తుండగా మెట్రోపిల్లర్ నెంబరు 1726 వద్దకు రాగానే కారు అదుపుతప్పి రోడ్డు మధ్యలోవున్న డివైడర్‌కు ఢీకొట్టింది. ఈఘటనలో కార్తీక్‌తోపాటు కారులోవున్న తన ముగ్గురు మిత్రులకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. అతిగా మద్యం సేవించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వారు తెలిపారు.

### మంత్రిని కలిసిన టిఆర్ఎస్ నాయకులు



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన టిఆర్ఎస్ నాయకులు సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్,అక్టోబర్ 8ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను నాంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మం త్రికి ప్రసాదాలను అందచేశారు.

### ఘనంగా మిలాద్ ఉన్ నబీ



1వ వార్డు పెన్షన్ లైన్‌దర్గాలో మిలాదు ఉన్ నబీ ప్రార్ధనలో పాల్గొన్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 8 ప్రభాతవార్త: మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని శనివారం రాత్రి కంటోన్మెంట్ 1వ వార్డు పెన్షన్‌లైన్‌లోని దర్గాలో నిర్వహించిన వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహ్మద్ ప్రవక్తను స్మరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా ఆర్గనైజర్లు ముస్లిం మైనార్టీ ప్రతినిధులు అసిఫ్, ముక్తర్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

### దంతులూరి కృష్ణంరాజు రచించిన 'సూక్తి మౌక్తికాలు' గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో దంతులూరి కృష్ణంరాజు రచించిన 'సూక్తి మౌక్తికాలు' గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని 9న నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ స్థాపక ప్రధాన కార్యదర్శి, కవి రఘుశ్రీ వివరించారు. ఆ రోజు సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణా చారి హాజరై ఆవిష్కరిస్తారని, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డాక్టర్ టి.గౌరీ శంకర్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, పండిత పరిశోధకులు, ధార్మికప్రవచనకర్త డాక్టర్ బి.జయరాములు, విశ్రాంత ఆదాయపు పన్ను అధికారి వివిఎస్.రామారావు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ గ్రంథాన్ని విశ్వవిజ్ఞానవిద్య, ఆధ్యాత్మికపీఠం పీఠాధిపతులు ఉమర్ ఆలీషాకు అంకితమిస్తారు.



జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న దృశ్యం

## విఆర్ఏల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్**

**పటన్‌చెరువు, అక్టోబరు 8, ప్రభాతవార్త:** విఆర్ఏలకు చేసిన హామీలను అమలు చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమయిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పటాన్‌చెరువు పట్టణంలో జాతీయ రహదారిపై విఆర్ఏ జెఏసి ఆధ్వర్యంలో సిఐటియు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా మల్లికార్జున్ మాట్లాడుతూ విఆర్ఏలు గత 76 రోజులుగా రాష్ట్రంలోని 23వేల మంది విఆర్ఏలు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి పట్టకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గత రెండేళ్ల క్రితం చేసిన హామీలను మరిచిపోయారని, విఆర్ఏలు ఇటీవల చలో అసెంబ్లి కార్యక్రమం నిర్వహించిన సందర్బంగా శాసన సభ ప్రాంగణంలో మంత్రి కేటిఆర్ జరిపిన చర్చలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సమ్యలను పరిష్క రించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఓ మారు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మరో మారు ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందచేసినా ఫలితం శూన్యమని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విఆర్ఏల సమ్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వ ర్‌రావు, విఆర్ఏలు రవి, లక్ష్మణ్, షరీఫ్, శ్రీనివాస్, జ్యోతి, నర్సి ంగ్‌రావు, సత్యనారాయణజిన్నారం మండలాల విఆర్ఏలు పాల్గొన్నారు.

## విఆర్ఏల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

**అందోలు మండల సిఐటియు కార్యదర్శి విద్యాసాగర్**



జోగిపేట పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న విఆర్ఏలు

**జోగిపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** శాంతియుతంగా సమ్మె చేస్తున్న విఆర్ఏలను అక్రమంగా అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్ తరలించటం చాలా దుర్మార్గమని సిఐటియు అందోలు మండల కార్యదర్శి విద్యాసాగర్ విమర్శించారు. శనివారంనాడు విఆర్ఏలతో కలిసి జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో విఆర్ఏల ఇంటికి వెళ్లి వాళ్ళను భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా పోస్‌స్టేషన్ తరలించటం చాలా దుర్మార్గమని అన్నారు. సమస్యలను పరిష్కరించటం చేతగాని ప్రభుత్వం విఆర్ఏలపై దురుసుగా ప్రవర్తించటం దారుణమన్నారు. అలాయ్‌బలాయ్ కార్యక్రమాన్ని సాకుగా పెట్టుకుని విఆర్ఏలపై ఇలాంటి చర్యలకు పాల్పడటం హేయనీయమన్నారు. శాంతియుతంగా విఆర్ఏలు సమస్యలు పరిష్కరించాలని సమ్మెచేస్తున్నారని, ఎందరో విఆర్ఏలు చనిపోయారని, అయినా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తిస్తుందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధిఉంటే వెంటనే విఆర్ఏల సమ్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు యాదగిరి, బాలయ్య, పోచయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో విశ్వహిందూ పరిషత్ కమిటీలు

**-విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు పవన్‌గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌గౌడ్

**న్యాల్‌కల్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి గ్రామంలో విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు పవన్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో గ్రామ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పవన్‌టగౌడ్, కార్యదర్శి రవిలు హాజరై కమిటి సభ్యులకు పలు సూచనలు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గ్రామ కమిటి బాధ్యులకు సూచించారు. హిందువులు ఐక్యమత్యంగా ముందుకు సాగాల్సి న అవసరం ఉందన్నారు. చిన్నారులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకునేలా ప్రతి ఇంట్లో వారు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. పవార్ రామ్‌చందర్, పట్లోళ్ల నర్సి ంహారెడ్డి, మున్నూర్ అశోక్, పడకంటి శ్రీనివాస్, సున్నపు లక్ష్మణ్‌రావు, సుభాష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో పటాన్‌చెరువు ఎమ్మెల్యే ప్రచారం



మునుగోడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, అక్టోబరు 8, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికలను పురష్కరించుకుని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తన బృంధం సభ్యులతో కలిసి శనివారం టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పటాన్‌చెరువు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 13వ వార్డులలో ప్రచారానికి ముఖ్యమంత్రి కేసిఆర్ బాధ్యతలు అప్పగించిన విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా చౌటుప్పల్‌కు పటాన్‌చెరువుకు చెందిన టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో కలిసి ప్రచారం నిర్వహించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయమన్నారు. మత రాజకీయాలు చేస్తున్న బిజెపిని తరమికొట్టడం తధ్యమన్నారు.

### మంత్రి మల్లారెడ్డికి శుభాకాంక్షాలు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిసి దసరా పండుగ శుభాకాం క్షాలు తెలిపారు. దసరా పండుగ సందర్బంగా మంత్రిని చైర్మన్ కలిసి శాలువా కప్పి, జమ్మి ఆకు ( బంగారం )అందజేసి పండుగ శుభాకాంక్షాలు తెలిపినట్లు పేర్కొన్నారు. చైర్మన్‌తో పాటు మున్సిపల్ బీఆర్ఎస్ యూత్ నాయకుడు అబ్బవతి నర్సి ంహమం త్రిని కలిసిన వారిలో ఉన్నట్లు తెలిపారు.

# మోడీ సుపరిపాలనకు ఆకర్శితులై బిజెపిలో చేరికలు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అత్వెల్లికి చెందిన పలువురు బిజెపిలో చేరిక



పార్టీలో చేరిన ప్రేమ్‌దాజ్‌కు కండువా కప్పుతున్న బండి సంజయ్

**మేడ్చల్, అక్టోబర్ 8. ప్రభాతవార్త ః**

ప్రధానమంత్రి నరేంద్రమోడి చేపడుతున్న సుపరిపాలన, అభివృద్ది పథకాలకు ఆకర్శితులై ఎంతో మంది బీజేపీలో చేరుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. మేడ్చల్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు కేశవరెడ్డి నాయకత్వంలో, జిల్లా రూరల్‌అధ్యక్షుడు విక్రంరెడ్డి అధ్యక్షతన మేడ్చల్ మున్సి పల్ పరిధిలోని అత్వెల్లి గ్రామానికి చెందిన ఆరెస్పీ పార్టి జిల్లా మాజీ అధ్యక్షుడు జాకట ప్రేం దాస్‌తో పాటు పలువురు యువకులు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలివెళ్లి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆయనపార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడి ఆధ్వర్యంలోనేడు దేశం అన్ని రంగాలుగా అభివృద్ధి దిశలో పయనిస్తున్నదని తెలిపారు. ప్రపంచంలోనె దేశానికి గౌరవం తెచ్చిపెట్టిన మహానేత నరేంద్రమోడి అని అన్నారు. కరోనా కష్ట కాలంలోకూడ ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రజలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని విదాల చేయూతనందించిందన్నారు. పార్టీలో యువత చేరడం శుభపరినామమని, ప్రతి కార్యకర్త అన్యాయాన్ని నిలదీసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జగన్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు అంజనేయులు, పార్టిలో చేరిన ప్రేమ్‌దాస్, ఈశ్వర్, ముక్కెర మురళి, ఆర్ వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జాకట అశోక్, సీహెచ్ బాబు, సీహెచ్ మహేష్ భాబు, శ్రీశైలం, శంకర్, మహేష్, రాజు, రవితే జ, కేశవ్, రవికుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్**

**కీసర, అక్టోబర్8, ప్రభాతవార్తః**

నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూ డ మున్సి పల్ 2వ వార్డు కౌన్సి లర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్ అన్నారు. మున్సి పల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో నివాసం ఉండే అన్‌సారి గుల్‌శానారాకి శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు కొండంత అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలు లబ్ది పొందుతున్నారన్నా రు. పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటాదన్నారు. ప్రజల క్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, పేద ప్రజలకు భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. పేద సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. నిరుపేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. అనారోగ్యం కారణాలతో ఎవరైనా ఇబ్బందులు పడితే శాయశక్తులా సహయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండ

**కీసర, అక్టోబర్8, ప్రభాతవార్తః**

ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ అన్నారు. శనివారం కీసరలో ఈ మధ్య కాలంలో చనిపోయిన చిలుక రమేష్, తుడం పాపమ్మ కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ఆర్ధిక సహా యం అందజేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండగా నిలబడుతానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధా కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ, వార్డు సభ్యులు రామారం ప్రదీప్, మండల మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, మాజీ ఎంపిపి రామారం సుజా త, యూత్ అధ్యక్షులు మెట్టు పరమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రెడ్డబోబ యిన మహేష్, బీసి సెల్ అధ్యక్షులు మంత్రాల వెంకటేష్, నాయకులు మెట్టు సతీష్, మధు, తుడుం శ్రీనివాస్, రాగుల గణేష్ పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌ను కలిసిన బుక్క వేణుగోపాల్

**శంషాబాద్ అక్టోబర్8, ప్రభాతవార్త :**

హుజూరాబాద్ ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్‌ను రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి నాయకుడు బుక్క వేణుగోపాల్ శనివారం కలిశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి మహవీర్ ఇంజనీరింగ్ కాలేజీలో గత రెండు రోజులుగా జరుగుతున్న బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈటెల రాజేందర్‌ను కలిసి శాలువాతో సన్మానించారు. ఆయనతో పాటు బిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిని కూడా బుక్క వేణుగో పాల్ కలిసి సన్మానించారు. వారిని కలిసిన వారిలో బిజెపి నాయకులు మొండ్రా కొమురయ్య తదితరులు ఉన్నారు.

## శాంతి, భద్రతల పరిరక్షణకు సహకరించాలి: సీఐ

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరిం చాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి. అశోక్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు వి. హనుమాన్ ఆధ్వర్యంలో శనివారం నూతన ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డిని నాయకులు మరా ్యద పూర్వకంగా కలిశారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన సందర్బంగా ఆయనను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించా రు. శాంతికి భంగం కల్గించే చర్యలను ప్రోత్స హించకూడదని ఏమైనా సమస్య లు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని సీఐ కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, జిల్లా సభ్యులు సోమసాని రమేశ్, చుక్కల రవిశంకర్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ ప్రధానకార్యదర్శి గుండ్ల రామతీర్థగౌడ్, నాయకులు పడిగెం వీరేశ ం, బొక్క రవీందర్‌రెడ్డి, విక్రాం త్‌రెడ్డి, సుభాషిని, కొన్నె మాధవి, సంతోషిని, లంబ పవన్, అనిల్‌పటేల్, సాయి కుమార్, పల్లె శివ, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ అశోక్‌రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అశోక్‌రెడ్డిని శనివారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఘట్‌కేసర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సీఐని కలిసి శాలువాతో సన్మానించారు. రాజకీయపార్టీల నాయకులు ఏలాంటి గొడవలకు తావులేకుండా తమ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఏదైనా సమస్య ఉంటే సమాచారం ఇవ్వాలని సీఐ పేర్కొన్నారు. మండల ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, నాయకులు శిష్టా సూర్య నారాయణరావు, టి. మహేశ్‌బాబు, పి. సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై విఆర్ఏల ధర్నా

**బొంరాస్‌పేట్, అక్టోబర్8, ప్రభాతవార్త ః**

తెలంగాణ రాష్ట్ర విఆర్ఏల సంఘం పిలుపుమేరకు బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల జాతీయ రహదారిపై మండల విఆర్ఏలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. శనివారంతో 75వ రోజుకు చేరిన విఆర్ఏల రిలే నిరహర దీక్షలు. విఆర్ఏలకు ప్రభుత్వం హామీ ప్రకారం పే స్కేల్‌ను వెంటనే మంజూ రు చేయాలన్నారు. 50సంవత్స రాల వయస్సు నిండిన వారందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కుటుంబంలో అర్హులైన ఒకరికి ఉద్యోగం కల్పించాల న్నారు. సీనియార్టిని బట్టి పదోన్నతులు కల్పించి తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిస్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ సంఘం నాయకులు రాములు, రాజ్‌కుమార్, రాఘు, భీములు తది తరులు పాల్గోన్నారు.

## అందరికి మంచి జరిగేలా దీవించు

**-నిమజ్జనోత్సవంలో దుర్గామాతను వేడుకున్న ప్రజాప్రతినిధులు**



నందిగామలో నిమజ్జనం ముందు దుర్గామాకు పూజలు చేసిన నందిగామ ప్రజాప్రతినిధులు

**నందిగామ అక్టోబర్8, ప్రభాతవార్త :**

అమ్మా ! దుర్గమ్మతల్లీ ప్రజలందరికి మంచి జరిగేలా దీవించమని నంది గామ గ్రామానికి చెందిన జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు దుర్గామాతను వేడుకున్నారు. దేవి శరన్న వరాత్రి ఉత్స వాల్లో భాగంగా నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వ ర్యంలో నెలకొల్పిన దుర్గామాతకు నిమజ్జనోత్స వం ముం దుగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరోనా కష్టకాలం లో ప్రజలందరూ చాలా ఇబ్బంది ఎదుర్కొని సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారని , ఎప్పటికి కోలుకొని రితిలో ఉన్నారని వారందరి కష్టాలు తీర్చి వారికి విజయాలు చేకూరేలా దీవించమని వేడుకున్నారు. ప్రజలకు ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం అల మర్చుకునే దుర్గమ్మ తల్లీ ప్రతీ మను నెలకొల్పి దేదీప్యమానంగా పూజలు చేసి ప్రజలంరికి ఐక్యతను స్ఫూ ర్తినిచ్చిన నందిగామ శివాజీ యూత్ సభ్యులను , మండపం నిర్వాహకులను వారు అభినందించారు.

### ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి అక్టోబర్8, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల రాంపూ ర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తు న్న పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన పబ్బ చంద్ర య్య ఇంటి ఫినిషింగ్ కోసం సిమెంట్, తదితర సామాగ్రిన్ని అందజేశారు. ఈ సందర్భంగా పబ్బ చంద్రయ్య కుటుంబ సభ్యులు వెంకటేష్‌కి దన్యవా దాలు తెలిపారు. కార్యక్రమంలో పబ్బు సంపత్ తది తరులు పాల్గొన్నారు.

## శనేశ్వర స్వామిని దర్శించుకున్న వైశ్ బృందం సభ్యులు

**శంషాబాద్ అక్టోబర్8, ప్రభాతవార్త :**

శంషాబాద్ మండల పరిధిలోని మదన్‌పల్లి గ్రామంలోని శ్రీశనిశ్వర స్వామికి దేవాలయంలో శనివారం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో వైశ్ సంఘం నాయకులు ఓం ప్రకాష్ అగర్వాల్ బృందం సభ్యులు పాల్గొని స్వామి వారికి తైలాభి షేకం ఆర్చన చేయించారు. 12 అడుగుల ఎత్తు ఉన్న స్వామి వారి విగ్రహం భారతదేశంలో మరెక్కడా లేదు అని శ్రీగిరి పీఠం చైర్మన్ కోయడోర శంకర రాజు, ముఖీయ వారిక్ వివరించారు. శనీశ్వర స్వామితో పాటు జేష్ఠ దేవి అమ్మ వారు కూడా కొలువై ఉన్నందున మహిళా భక్తులు కూడా నిర్భయంగా స్వామి వారికి దర్శించుకోవచ్చు అని శెంకర రాజు ముఖియా తెలిపారు. 9వ. తేది ఆదివా రం శని పౌర్ణమి సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పవిత్రమైన ఈ రోజున స్వామివారిని దర్శించుకుని ఆయన కృప కటాక్షాలు పొందాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో శనీశ్వర స్వామితో పా టు రాహు కేతు విగ్రహాలను ప్రతిష్ట చేయడం జరిగిందని రాహు కేతు శని దోషా లు ఉన్నవారు స్వామివారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ

**- కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో దేవాలయ అభివృద్ధి పనులు**



పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు



ఆలయాభివృద్ధికి విరాళం అందజేసిన సుబ్బయ్యను సన్మానిస్తున్న ఆలయ కమిటీ

**షాద్‌నగర్, అక్టోంబర్ 8, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సోలీపూర్ గ్రామ పరిధిలో వెలసిన చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం రోజు రోజుకు దాతల సహకారంతో 6వ వార్డు కౌన్సి లర్ లతాశ్రీ శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుంది. ప్రతి శనివారం కౌన్సి లర్ ఆధ్వర్యంలో హనుమాన్ పల్లకి సేవా కార్యక్రమాన్ని అంగ రంగవైభవంగా నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఊరేగింపులో పాల్గొని భక్తితో భజనాలు చేస్తూ భక్తి గీతాలు ఆలపిస్తున్నారు. శనివారం నిర్వహించిన పల్లకిసేవలో పట్టణాకి చెందిన శ్రీలక్ష్మీ స్టీల్ సిమెంట్ యజమాని శివకుమార్ ఆలయానికి వచ్చిన భక్తులకు పులిహోర ప్రసాదాలు అంద జేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న మాజీ సర్పంచి, సీని యర్ నాయకుడు శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ... చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి ఎంతో మహిమానిత్వమైనందని, భక్తులు కోరిన కోరికలు తీర్చుతూ దినదినా భివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి శనివారం దేవాలయంలో నిర్వ హించే పల్లకి సేవ, ప్రతి అమావాస్య నాడు నిర్వహించే గో సేవ, పౌర్ణమి రోజు నిర్వహించే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తమ కోరికలు నేరవేరిన భక్తులు తమ వంతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దేవాయల అభివృద్దిలో భాగస్వా ములు అవుతున్నారని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘ వేందర్‌చారి, కృష్ణ పంతులు, ప్రమోదు పంతులు తదిరతులు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

### ఆలయ అభివృద్ధికి సుబ్బయ్య దంపతులు రూ.10,101 విరాళం

చౌడమ్మగుట్ట ఆలయ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ స్వామి వారి భక్తులు సుబ్బయ్య, రాధాకుమారి దంపతులు ఆలయాభివృద్ధికి తమ వంతుగా రూ.10,101 నగదు ను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కౌన్సి లర్ పులిమామిడి లతాశ్రీశ్రీశైలంగౌడ్ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆ భక్తుడిని పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎంసాని నర్సి ంలు, కుమార్ గౌడ్, బాలానగర్ అనంతరెడ్డి, రఘుగౌడ్, గడ్డమీది రమేష్, దామోదర్‌రెడ్డి, రమే ష్ అప్ప, శ్రీరాములు, వీఆర్వో బచ్చన్న, బాలారాజ్, కుమ్మరి వెంకటయ్య, యాదయ్య, శంకరయ్య, వెంకటేష్, రవీందర్‌రెడ్డి, రవీందర్, సత్తయ్య, కృష్ణ చారి, శ్రీనివాసులు, లక్ష్మీకాంత్‌రెడ్డి, రాయికల్ లింగం, కృష్ణయ్య, శ్రీశైలం, బుగ్గ నాయక్, లక్ష్మయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

## బిజెపి నాయకుల ధర్నా, ముందుస్తు అరెస్టులు

**సంగారెడ్డి బ్యూరో 8 అక్టోబరు, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా కంది మండలం బ్యాతోల్‌లో ప్రార్థన మందిరం విషయంలో నెలకొన్న వివాదం శనివారం స్వల్ప ఉద్రిక్తతలకు దారి తీసింది. బిజెపి నాయకుల ముందస్తూ ఆరెస్టులు, ధర్నాలతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. గ్రామంలోని ఒక ప్రార్థన మందరంపై బుదవారం జెండా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇదే విషయమై వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ స్థానిక పోలీస్‌స్థేషన్‌లో పిర్యాదు చేయగా, రూరల్ పోలీసులు కెసు నమోదు చేశారు. శక్రవారం సాయంత్రం వక్ఫ్‌బోర్డు ఎన్‌పోర్స్‌మెంట్ డిఎస్‌పి గ్రామాన్ని సందర్శించి, స్థానిక పోలీసు ఉన్నాతాదికారులతో చర్చించి, బ్యాతోల్‌లోని స్థలం వక్ఫ్‌బోర్డు చెందినదని, దనికి సంబందించిన దృవపత్రాలు నిర్ధారించుకొని, అట్టి కట్టడంను తమ స్వాధీనంలోనికి తీసుకున్నట్లు శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వక్ఫ్‌బోర్డు డిఎస్పీ తెలిపారు. శనివారం బిజెపి నాయకులు చలో బ్యాతోల్ కార్యాక్రమాన్ని చేపట్టగా, బిజెపి నాయకులను స్థానిక పోలీసులు ముందస్తూ ఆరెస్తూ చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బిజెపి నియోజకవర్గం ఇంచార్చి దేశ్‌పాండె ఆధ్వర్యంలో రోడ్డుపై బైటాయించి, ధర్నా చేయగా, పోలీసులు వారిని అరెస్టు చేశారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మధుసూదన్‌రెడ్డి

**పాపన్నపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన కోట మధుసూదన్‌రెడ్డిని నియమిస్తూ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి నియామక పత్రం అందచేశారు. శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోట మధుసూదన్‌రెడ్డికి నియామక పత్రం అందచేశారు. మండల అధ్యక్షులుగా నియమించడంతో తనపై మరింత బాధ్యతగా పని చేస్తానని, తనను అధ్యక్షులుగా నియమించిన బాధ్యులకు, అందుకు సహకరించిన అసెంబ్లి యూత్ కాంగ్రెస్ ఇంచార్జి రమేష్‌గౌడ్‌కు, నాయకులకు కోట కృతజ్ఞతులు తెలిపారు.

## వివాహ వేడుకల్లో మంత్రి హరీష్‌రావు

**జహీరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు యండి యాకూబ్ కుమార్తె వివాహానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరై వరుడు యాకూబ్‌ను ఆశీర్వదించారు. పట్టణంలోని పటేల్ గార్డెన్‌లో శుక్రవారం రాత్రికి జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. వివాహ వేడుకల్లో ఎంపి బిబి పాటిల్, మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మెదక్, సంగారెడ్డి టిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎం దేవేందర్‌రెడ్డి, పెంటారెడ్డి, ఉమాకాంత్ పాటిల్, ఎండి తన్వీర్, షేఖ్ ఫరీద్, మంకాల్ సుభాస్, అల్లాడి నర్సింలు, నామ రవికిరణ్, మోతీరాం, జాంగీర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో విఆర్ఏల రాస్తా రోకో





పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విఆర్ఏల దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 75 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న విఆర్ఏలు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శనివారం పట్టణంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్బంగా విఆర్ఏలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమీండ్‌లను సాధించుకునేంత వరకు సమ్మెను విరమించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్ఏల సంఘం చైర్మన్ నాగరాజు, నియోజకవర్గంలోని ఆయా మండలాల విఆర్ఏలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ 17వ వార్డులో శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. బాలాజీనగర్‌కు చెందిన వల్లెపు సునీత అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికం కావడంతో ముఖ్యమంత్రి సహాయనిది పథకానికి ధరఖాస్తు చేసుకుంది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ద్వారా సీఎం ఆర్ఎఫ్ నుంచి రూ. 25,000లు మంజూరు అయ్యాయి. ఈమేరకు స్థానిక కౌన్సి లర్ బేతాల నర్సిం గ్రావు చేతుల మీదుగా సునీతకు సిఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో మైసమ్మగుట్ట ఆలయ డైరక్టర్ బర్ల సరోజ, మున్సిపల్ టిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షులు బర్ల హరిశంకర్, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల మంజుల, ఉపాధ్యక్షులు సగ్గు కమలమ్మ, 17వ వార్డు పార్టీ అధ్యక్షురాలు మెహ్రాజ్ (తబుస్సుమ్), మహిళా అధ్య క్షురాలు వాకిటి లత, నాయకులు ఎండి. సిరాజ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరడం అవాస్తవం

**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు**

**దౌల్తాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

దౌల్తాబాద్ మండల పరిధిలోని మాటూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీకి వార్డ్ మెంబర్ ఉషనప్ప తమ పార్టీలోనే ఉన్నారని కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు శనివారం విలేకరులకు తెలిపారు. కావాలనే కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు వార్డ్‌మెంబర్ ఉషనప్ప కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అవాస్తవాలు చెప్పార ని, పలు పత్రికలలో వచ్చిన వార్తలు అవాస్తవ మని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను కాంగ్రెస్ పార్టీ నాయకులకు లొంగేది లేదని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డ్ మెంబర్ ఉషనప్ప మాట్లాడుతూ.... ఎప్పటికి టీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని అన్నారు. ఇందులో గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, ఎంపీటీసీ సాయమ్మ, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఏడబ్ల్యూఎస్ లోకల్ జోన్ ప్రారంభం

అమెజాన్‌వెబ్‌సర్వీసెస్ ఇంక్ (ఏడబ్ల్యూఎస్) ఒక అమెజాన్. కమ్‌ఇంక్. కంపెనీ భారతదేశంలోని ఢిల్లీలో ఒకకొత్త ఏడబ్ల్యూఎస్ లోకల్ జోన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ఏడబ్ల్యూఎస్ ఇండియా అండ్ దక్షిణాసియా వాణిజ్య వ్యాపార సంస్థల అధ్యక్షుడు పునీత్‌చందోక్ మాట్లాడుతూ ఢిల్లీలో ఒకకొత్త ఎడబ్ల్యూఎస్ లోకల్‌జోన్ ప్రారంభించడంతో క్లౌడ్‌ను ఏడబ్ల్యూఎస్ కస్టమర్లకు దగ్గరగా తీసుకురావడానికి తాము సంతోషిస్తున్నామన్నారు.